ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 19-12-1965

స్కెచ్ :

గృహవాసోపనిషత్ ...

ప్రస్తావన:-

ఇష్టదేవతా ప్రార్థన—అలక్ష్మీ... క్షీర సముద్రరాజతనయాం.....

ఒరేయ్ శాస్త్రీ! నీకు పుణ్యముంటుందిగానీ...త్వరగా తమల్చరా...! నాకు నిద్దరోస్తోంది. ఉచ్చారణాతీతమైన ఆవలింతలను కూర్చిస్టంతో ప్రవేశపెడుతోన్న ఆచార్యులు తీంద్రమైన నిద్రావేశి ఒడిలోకి దిగజారిపోతూ... గోడకి చేరగిలబడ్డాడు. దాంతో... శాస్త్రిగారు: నాయనా...! మీలాంటి బద్ధకాగ్రేసరద ద్దమ్మల నుద్ధరించుటకే... ఆ జేజెమ్మలుకూడా అనంతకోటి అవతారములను ఎత్తవలసొచ్చింది. అయినా... మీవాదస్తంగానీ ... దేవతా ప్రార్థనలేని ఉపనిషత్ కథాకాలక్షేపమేమిటర్రా! "మంగళాకారాని...మంగళ మధ్యాని...మంగళాంతాని. శాస్త్రాణి ప్రథంతే..." అంటూపురాణాలు గట్రా హోషించడం లేదూ...! పైగా... మనోక్కమాత్రే...చేశాను.నాదీ బద్ధకమే నమకోండి! అయినా...మీకన్న త్వరగానే... ఆ ఊరిలోంచి, బయటకు గెంతెయ్యాలనే...తత్త్వం కలవాన్ని గనక... అందునా . ఇంతోఇంతో... సంకల్పమాత్ర సిద్ధిపురుషున్ని గనక, ఈ ఒక్కసారైనా . బద్ధకం వదలించుకోడానికి పిలిచ్చినందుకు .. ధన్యోస్మి.

ఇంకా... ఈ సదవకాశాన్ని మీ రంతా నాకే కల్పిస్తున్నారు గనక. (ఇందులోకూడా ఆపోజిట్ ఉందిమరి) మీ...అందరికీ బహుశా ఓ సుశ్రియా. ఇతి(ప్రస్తావన) అధ కథాప్రారంభః. . కంచుఘంటలా గీపెడుతోన్న శాస్త్రిగారి టంకమోషకు దోపిల్లి పడిపోయిన (నిద్రించిన) అల్పజీవులు. పేలిన శాంబులోని, ఉసుము ముక్కలు, రాతిదుక్కలు, సీసపువక్కల్లాగ చిందరవందరగా, ఆదరాబాదరగా...లేచిపడిపోయారు.

కానీ. .అంతటి మహాప్రళయానికి తట్టుకొని, ఖతికిబయటపడి, బట్టకట్టుకొని నిశ్చింతగా. గుర్కుపెప్పుకోకుండా గురక పెట్టుతూ...బ్రహ్మీభూతుడైన... (పెర్మెనెంట్ కాదులెండి!) ఆ ఆచార్యుల వారి పాదపద్మములు... సరస్వతీ పీఠాన్ని లతలతలితంగా... స్పృశ్యస్తూంటే.. ఆ.. బృహదోపనిషత్ గ్రంథంపు పత్రాంబులు (కాళపత్రాలు కావులెండి! వాళ్ళవారిదే! అల్ల నల్లన లేచిపడ్డూ చే.. హేనువాదియైనశాస్త్రిగారి నేత్రాంబులు, ఈమన్ని మీలితంబులై అంతరంగంబున కార్యకారణ తర్కంబు నుపలక్షింప దొడంగిరి. కానీ... శ్రమంబువాఅడిపోవ. పాలంబున స్వేదాంబువులు, ఘనీకావుటంబుల నిలిపేకింపుచుండ, దెందరంబు కరంబుకల గుండువడ నెట్టకేలకు వర్తమానంబుపై దృష్టి నిగిడించి...తద్దయు మనంబు పదిలంబుపరచుకొని... పూర్వోక్త ప్రకారమ్ముగా... పురాణపఠనంబు నుపక్రమించి,... మాతమహర్షి శౌనకాదుల జూచుచు నిట్లనియె.

ఒరేయ్...శాస్త్రీ! ఆపరా...పురాణం! ముయ్యరా.....ముందునోరు!! అయితే.....నువ్వు మాతమర్షివీ ... మేమంతా ... శునకాలమూ...నా...? ఆగ్రహోదగ్రుడై .....క్రోధభూర్ణిత ధూమ్ర శ్రామేక్షణుండైన శ్రోతల వారు ప్రబుద్ధులైన అగ్నిపర్వతంలోని లావాలా శాస్త్రిగారిపైన విరుచుకపడినంత...నా గజేంద్రుని రక్షించు ఆదేవునిమాడ్కి. లావొక్కింతయులేని వాశాస్త్రిగారి.....మహాప్రాణంబు అల్పప్రాణంబులైపోవ, ఆరోహణ, అవరోహణక్రమానుగతమ్ముగాహీనస్వరంబున శాంబోతీరాగమ్ము మేళగించు సవరంబుల్...చయ్యన శాస్త్రిగారి కుయ్యాలించి...శిరంబు పంచించియు శిరస్త్రాణంబు (హిట్) విడువక. కరంబులు ఝుళింపించియు...కరదీపిక (సిగరెట్) సుజ్జగింపక..... భక్తత్రాణపరాయణంబున...అర నిమిషంబు స్తంభించి... హస్తలాఘవంబున శిరంబు కొంచుచు ఆచార్యులు సంరంభించి...శాస్త్రిగారిని కాపాడేసరికల్లా...పునర్జన్మ ప్రాప్తించ పసైంది.

ఆ తరువాత...ఆచార్యులు తక్కిన శౌనకాదులనుద్దేశించి...ఒరేయ్... మనమంతా...ఈ విశాలమైన భాగ్యనగరానికి ఎందుకొచ్చినట్టు? ఏదీ...మీఆత్మలను ఒకసారి పరికించుకోండి! గుంజెలేలా గుబగుబలాడుతున్నయో! పత్తుటెట్టా కుతకుత ఉడిపోతోందో! కాస్త చూసుకోండి! హృదయము ప్రదేశమైనగ్రీడు ఆళయాలు ఆ ఊరిలో ఆరుక్కుపోయి, ప్రకృతిసంపదకోసానికి పిలుపేక మునమిలా "తేళ్ళపాయం పిండాల్లా నీరుకారిపోవడం దేనికి???

కనుక... వెంటనే కర్తవ్యవ్యగ్రులమై చదువు సంధ్యలు వెలగబెట్టుకోవాలి! "కోవాలి" అంటే...ఓ చక్కనిగృహంబు ఎంతేని అవసరంబు. దేర్ ఫోర్ మన మంతా...గృహాణన్వేషకై నడుము బిగించాలి. ఆనాటి పురాణాన్ని ఇలా ఉదహరించుకున్నారు.

* * *

పదకొండు గంటలకు కొలాయిలు కట్టేస్తారుగనక గబగబా హౌసేస్ సాగర్ లో...స్నానాదులుపూర్తిచేసికొ ని...శ్వశుర గృహంమీదికి (హోటల్ నిదాడి చేశారిమిత్రబృందం. నేటి అత్యవసర ఆర్థికపరిస్థితిదృష్ట్యా...మధ్యాహ్నానికల్లా ఒకేపూట సుష్ఠుగా భోంచేసి... రాత్రిళ్ళూ దుకాణాల మడిగెలమీదచలికి ఆహోరించటం అలవాటు చేసుకున్నారు.

మన ప్రధానిగారు ఆత్యయిక పరిస్థితిలో ప్రకటించిన విధంగా...వారాని

గొల్లపల్లి పట్టాభిరామశర్మ

కోపూట భోజనం మానెయ్యమంటే... ఉమిత్రపంచకం రోజుకోపూటమాత్రమే తింటున్నారు. ఇట్లా అనన్య దేశభక్తిని ప్రకటిస్తున్నందుకు...ఆంధ్రుల తరపున ఇవే...నా హార్దికమైన శుభాభివందనలు అర్పించుకొంటున్నాను.

హార్దికం ఏమిటాని? నీ ఆర్థికం కాకపోతే...? అదిగో అలాచూడు. పాపం! వాళ్ళంతా.....పళ్లేలమీదపడి భోజనయుద్ధం ఎలా చేస్తున్నారో! లాత్రిది, ఇప్పటిదీనూ ఒకేమాదు దంచేస్తున్నారు. ఆ విజృంభణకు తట్టుకోలేని సర్వాయళ్ళంతా...సర్వే చేయలేక ఛస్తున్నారనుకో?

అదిగో హోటల్ మేనేజర్ కూడా ... ఇటే చూస్తున్నట్టున్నాడులా! దుంపతెంచి, డబుల్ బిల్లు వేయడుకదా...!

...ఒరేయ్‌శర్మా! "తినిరి యినుమున తైలంబు తియవచ్చు" తిక్కన్నగారి భీమునిలా..."వేలయు నింగియు కాళముల్"గాజేసి దేవునకేగి వాయించవచ్చు". కానీ...ఆంధ్ర రాజధానిలో మనలాంటి దౌర్భాగ్య దామోదరులకు అంచాల రాజసౌధంబులు విడిచిపెట్టి, అద్దికి వాలుగ్గోడలు కూడా లభించడం లేదుకదా...! తిరిగి తిరిగి కాళ్లు అరిగి, గుండెలు కరిగి, నెత్తురు మరిగి, డొక్క వెనక్కి అతుక్కుపోతోంటే ... దాహంతో...నాలుక పిడచగట్టి, నాలిపోతోంటే...దిక్కుమాలిన ఫ్రెండ్సంతా... నక్కితప్పించుకుంటూ, విధిలేనిపక్షంలో.. కరవ్పంళులు చేస్తూ.....ఉడాయిస్తున్నారే...కానీ...ఒక్కడూ ... కడువు తరుక్కపోయేలా ... డెందము దేవిరించేలా...ప్రేమతో ... నిండుకుండల్లాంటి గుండెలు తొణకిసలాడేలా...పరామర్శ చేస్తే...ప్రక్క హోటల్లోకి...వద్దన్నా లాక్కుపోయి అమృతంలాంటి కాఫీ పోయిస్తే...ఎంత ఇద్దెకుందో...అంత కంటె డబుల్, ట్రిబుల్ ఫీలయ్యేవాణ్ణి గదా! తోటకూర కాడలా వేలాడిపోతూ అన్నాడు అవధాని.

ఒరేయ్...మనకిచాలాఅన్యాయంజరిగిపోతోందిరా! దీన్ని ఆ దేవుడుకూడా క్షమించడనుకో! ఆ... దేముడైతేక్షమిచడు కానీ...మనం...మనుసంభవులం. మానవోత్తములము. పురుష వ్యాఘ్రాలం. మనకామాత్రం క్షమ ఉందిలేరా! అప్పుడే వచ్చిన ఆచార్యులు "గర్గదన దర్గోదావరి వారి"లా డబుల్ టాకింగ్ (నత్తి) చేస్తోంటే.....ఎదుటనుంచున్న ముఖాలు రుద్రాభిషేకం చేసుకుంటున్నాయి.

ఏమిటోరా...! మనవాళ్ళ డెమొక్రసిజం!! అంటువట్టడం లేదనుకో...? అవధాన్లు నిర్లిప్తతను వ్యక్తంచేశారు. అలా వాగితే ... నసేమిరా నే వప్పుకోను? చీటికి మాటికి వాళ్ళని ఆడిపోయడం దేనికిరా? వాళ్లుమాత్రం ఊరకేకూర్చుంటున్నారా! అంతో ఇంతో యథాశక్తి సౌకర్యం కల్పిస్తూనే ఉన్నారు. కొంత మనలోకూడా ఉండిరా! దాన్ని మనం ఒప్పుకోవాలి! కానీ...ఒప్పుకోం? రెంట్ కంట్రోలింగ్ అనీ, హౌజింగ్ బోర్డ్ అనీ ఉన్నాయి. వాటినిమనం అతరాలా స్త్రీని యోగం చేసుకుంటున్నామా! సానుభూతి తత్పరులైన శాస్త్రిగారు అవకాశం దొరికినప్పుడల్లా...చిట్కాలు చెబుతూనే ఉంటాడు.

ఇంతట్లోనే...వాయువేగ మనోవేగాలను సవాల్ చేస్తో...ఓ ద్విచక్ర శకటరోహకుడు "రయ్" మంటూ దూసుకవచ్చి మరుక్షణంలో ఉన్నపాళంగా... మిత్రచతుష్కాన్నీ ఢీకొన్నంత ఇదిగా పీల్ అప్పీల్ చేసినవాడై ..."ఏకపాదంబున అవనీతలంబు నాలంబనంబు చేసినవాడై, డైరక్టర్ నాజ్ మేరకు ఈమన్ ప్రవుల్లవదనాంబులంబున కల్పిత దరహాసరోచిరుదంచితంబులైన దంతంబులభినయస్ఫూర్తిజూపట్టుచుండ "హీరో" చందంబున ధూమ్రఖండంబు లఖండ మేఘంబుల సృజించుచుండ దర్పంబు ప్రతిబింబించు చొప్పున శ్రోతులవారు నిలువంబడె". వెంటనే...నా మిత్ర చతుష్కంబు కుష్కుపోసంబులతో...

"మిత్రోదుదయంప నీ వస్తమించి తెటకొ?

మిత్రమా! గేహాపాత్రలేమేనికలవె???"

సంతోషించాగానీ... తగ్గరాకాబూ! ఆశుకవిత్వమూ... నువ్వును. పాపం శర్మ బిక్కుబిక్కుమంటూ చూశాడు వెంటనే... ఆశాకార్యులు అందుకొని "ఆశుకవిత్వాడంబరంబన్న నల్లేరుపై బండినడకమాకు" ఒరేయ్...వారినీ... దుంపతెంచ! అది నువ్వురాసిన పద్యమటానికి? అవధాన్లు...పొలికేక పెట్టాడు. అబ్బబ్బ! మీదుకాస్త నిలువండరాస్త్రీ... ఒరేయ్ శాస్త్రీ! ఇంతకా గృహోపాఖ్యానం చెప్పనేలేదే! కథా... కమామిషూ...అంటే శాస్త్రిగారికి కిక్‌మిస్ తింటున్నంతగా ఊకొడతాడు.

ఇక్కడికి... ఎనిమిది ఫర్లాంగుల దూరంలో... ఓ చక్కటి రాచబాట ఆరాచబాట కించుకదూరంబున... ఓ సౌధరాజము ఆ రాజముపొంతనే ఒక లఘుకుటీరము దానిచెంతనే వేరొక గురుకుటీరము. ఇదేమరోర్యాయ్...కాశీమజిలీ కథల్లోని మాంత్రికుడి ప్రాణాలుండేచోటిని చెబుతున్నట్టుందే...!

నెంబర్ 7 డబుల్ డెక్కు నెక్కి ఎలాగైతేనేం... ఆ ఇంటాయనను కలుసుకొన్నారు. అద్దె పాతికి రూపా

(మిగతా 4వ పేజీలో)

చదరంగం

మాకు వివాహం అయిన కొత్తలో ఇది జరిగింది నేను మంచం మీద కూర్చుని సిగరెట్టు కాలుస్తూ ఒక వర్ణచిత్రంపై నున్న దుమ్మును దులిపే నా భార్యకేసి చూస్తున్నాను అంతచిన్న పనినికూడా ఆమె ఎంతో ఒయ్యారంగా చేస్తోంది. ఆ సమయంలో ఆ ఓయ్యారాన్ని చూస్తే ఏ సర్తకి అయినాసరే ఈర్ష్యపడక మానదు.

సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నవాకు అప్పుడొక ఆలోచన వచ్చింది. ఈప్రపంచంలో నా భార్యకంటె నాకు బాగా తెలిసిన వారెవరూ లేరు పెళ్లికిమూడేళ్ళ ముందు నుంచే మా ఇద్దరికీ పరిచయం వుంది ఇప్పుడు పెళ్లయి మూడు వెలలు అయింది అవిడకున్న అలవాట్లను, అభిరుచులను అయిష్టాలనూ నేను బాగా తగా పరిశీలించాను నేను ఏదైనా చెబితే ఆమె దాని వెలాతీసుకుంటుందో నాకు తెలుసు అవన్నీ నాకుబాగా తెలుసును కనుకనే నేను ఆమెను మరింత ఎక్కువగా మెచ్చుకుంటాను.

ఆపని అయిన తరువాత నా భార్య వచ్చి నాపక్కన కూర్చుని తనతలను నా భుజం మీద ఆన్చి "ఇప్పుడింకపంచేద్దాము అని గోముగా అడిగింది.

అప్రశ్నతో నా హృదయం ద్రవీభూతమై పోయింది "నీవు కొంతసేపు

ఎమ్. గ్రిష్కేవిచ్

విశ్రాంతి తీసుకోవాలి ఒకచదరంగపు ఆటవేద్దామా? నీకు ఆ ఆటవచ్చునా?" అని అడిగాను అతి మృదువుగా.

"ఓ రాకేం"

అంటూ మంచమీదనుంచి లేచింది నేనుకూడా లేచి, చదరంగం బల్లను తెచ్చి పావులను సిద్ధంచేశాను. లాటరీ వేసే తెల్ల పావులు ఆమెవేపొచ్చాయి. అది 'బిగినర్స్‌లక్' అనుకున్నాను.

చదరంగంలో నేను మంచి ఆటగాడ్నికాక పోయినప్పటికీ, నాభార్యకు ఆటరాదని వెంటనే గ్రహించాను, మొదటి ఎత్తునుంచే ఆమెదీర్ఘాలోచనలో పడింది.

ఆమె తరువాత ఎత్తువేసే లోపల నేను పిరాట్లు కాల్చుకుంటూ గదిలో పచార్లు చేయడం మొదలుపెట్టాను గోడమీది వర్ణ చిత్రాన్ని పరికించాను, పత్రిక పేజీలు తిరగవేశాను. వున్నట్టుండి నా భార్య తన పావులను కదలించి ఒక ఎత్తువేసింది. ఆదెబ్బకు నేను నా శకటు నైనా బలి ఇవ్వాలి లేదా వరుసగా మూడు ఇతర పావులనైనా పోగొట్టుకోవలసిన స్థితి ఏర్పడింది.

"ఒహో! ఈవిడ ప్రమాదకరమైన మనిషే!" అనుకున్నాను. బుర్రగోకుంటూ మనసును ఆటమీద కేంద్రీకరించాను. ఒకటి, రెండు తరాలలో ఎదురెత్తు వేశాను. దానితో ఆవిడ మళ్లీ ఆలోచనలో పడింది. కాని ఎంతోసేపు కాదు, మరుక్షణంలోనే ఆమె వాగుద్రాలలో ఒకదానిని చంపేసింది.

మా ఆవిడ, చదరంగంలో సన్నింతవస్త్ర పెడుతుందని నేను వూహించలేదు పొరుగువారి పిల్లలను పడిపించడంవాకు వచ్చిన ఉత్తరాలు చదవడం మొదలైన పనులుచేసి చికాకు కలిగిస్తుందనిమాత్రమే కూడ ఇంత పేలవంగా లేదు. ఆడజాతి నవ్వుతూనే ఎంతపనైనా చేయగలదు. చాలా ప్రమాదకరమైన వాళ్లు పురుషులకు శత్రువులు...ఇలా ఏమేమో ఏవిగ్ తలవులు వచ్చేశాయి.

అతికష్టంమీద వాటినుంచి తైటపడి ఆటకొనసాగించాను. నారాజునుఎలాగో కాపాడుకున్నాను. కాని మరికొంత సేపటికి నాపతంలో, రాజు మరి రెండు పావులు తప్ప ఇంకేమీలేవు.

నాకు ఎక్కడలేని ఉక్రోషం వచ్చింది. ఆట ఇకచాలు, నాకుచాలాఆకలిగా వుంది. నువ్వేమో రాణిగారిలాగ ఇక్కడ ఆటలాడుతూ కూర్చున్నావు. లేచివెళ్ళి వంటచెయ్యి అన్నాను కటువుగా.

"ఎందుకండీ అంత కఠినంగావుంటారు?" అంటూ దీనంగా లేచినిలబడింది. ఆమె కళ్ళలో నీళ్లు తిరిగాయి.

మౌనం చెల్లక, పక్కగదిలోకి వెళ్ళిపోయాను.

"చదరంగం మంచి ఆట. కాని భార్యతో ఆడేటప్పుడు మాత్రం ఆమె ఆటరానిదై వుండాలి" అనుకున్నాను మనస్సులో.

దూర వార్తా ప్రసార సౌకర్యాలు-శాస్త్ర పరిశోధనలు

సాంకేతిక విజ్ఞానం త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో పరంగాలోనైనా స్వయం సమృద్ధిని సాధించాలంటే, శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి. వ్యవసాయరంగంలో నైతం ఆధునిక సాంకేతిక విజ్ఞానం ప్రవేశించిన యాంత్రిక పని ముట్లనూ. ఎరువులనూ వాడనిదే దిగుబడి పెంపుదల సాధ్యంకాదు. వార్తా ప్రసార సౌకర్యాల విస్తరణ అభివృద్ధి రంగంలో కూడా శాస్త్ర విజ్ఞానం ప్రముఖ పాత్ర వహిస్తోంది. దూర

ఎల్. సి. జైన్

(తంతి, తపాలా మండలి అధ్యక్షులు)

వార్తా ప్రసార సౌకర్యాల కల్పనకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానం యిటీవలి సంవత్సరాలలో నాటాటికి అభివృద్ధి చెందుతోంది.

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా దూరవార్తా ప్రసార రంగంలో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకుగాను 1965 లో తంతి, తపాలాశాఖ టెలి కమ్యూనికేషన్ పరిశోధనా కేంద్రం నెలకొల్పబడింది. గత పది సంవత్సరాలలోనూ యీ కేంద్రం ఎంతో ఫలప్రదమైన కృషి సాగించింది. ఈ కేంద్రంలో సాగుతున్న కృషిని సమీక్షించేందుకు రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర విషయాలు సలహా దారుగా పనిచేస్తున్న డాక్టర్ నూరి భగవంతుడి అధ్యక్షతక్రింద భారత ప్రభుత్వం యిటీవల ఒక సంఘాన్ని నియమించింది. శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సమితిలైక్టరు జనరల్‌గా పని చేస్తూన్న మరో సుప్రసిద్ధ విజ్ఞాని, డాక్టర్ ఎస్. భట్నాగర్ జక్రీ యీ సంఘ సభ్యులలో ఒకరు.

దూర వార్తా ప్రసార సౌకర్యాల కల్పనకు అవసరమైన సాధన సామగ్రులను ఉత్పత్తి చేయడంలో స్వయం సమృద్ధినిసాధించేందుకుయీ కేంద్రంలో ఎంతో ఉపయోగకరమైన కృషి సాగుతోందని ఆ సంఘం కొనియాడింది. ఈ కేంద్రంలో సాగిన వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలను వినియోగించుకుని స్వదేశంలోనే కొన్ని రకాల సాధన సామగ్రులను ఉత్పత్తి చేసుకోవడంద్వారా దిగుమతులను తగ్గించ వీలయింది. ఫలితంగా, విదేశ మారకద్రవ్యం గణనీయంగా ఆదాచేయవీలయింది. అలాఆదాఅయిన మొత్తం తంతి, తపాలాశాఖ యితర కార్యకలాపాల విస్తరణకు ఉపయోగపడింది అని కూడా ఆ సంఘం తమ నివేదికలో పేర్కొన్నది.

కొన్ని రకాల సాధన సామగ్రులకూ పరికరాలకూ మౌలికమైన నమూనాలను కూపొందించడంలో యీ కేంద్రం పాల్గొనిన కృషి ప్రశంసనీయమైనదని కూడా యీ సంఘం అభిప్రాయపడింది. ఈ కేంద్రంలో సాగిన పరిశోధనల ఫలితంగా బెంగుళూరులోని భారత టెలిఫోను పారిశ్రామిక సంస్థ ఆధునిక సున్నిత పరికరాలను ఉత్పత్తిచేస్తూ, విదేశ మారకద్రవ్యాన్ని ఆదాచేయగలుగుతోంది. ఈ మధ్య యీ ఫ్యాక్టరీ పెంటా కోటా క్రాస్ బార్ సాధనసామగ్రి అనేపేరుతో వ్యవహరించబడుతున్న స్విచింగ్ సాధన సామగ్రిని కూడా ఉత్పత్తి చేస్తోంది.

వర్తమాన సంవత్సరంలో, యీ సాధన సామగ్రి రూపాయలకు దాదాపు 27,800 ఎక్స్ఛేంజిలైనులు ఉత్పత్తి అవుతాయి. 1964-65లో భారత టెలిఫోను పారిశ్రామికసంస్థలో ఉత్పత్తిఅయిన పరికరాలను అమ్మగా రూ. 10.92 కోట్లు వచ్చింది. దాదాపు రు. 7.42 కోట్ల విలువైన సాధన సామగ్రులు కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలకు కూడా ఎగుమతిచేయబడ్డాయి

హిందుస్తాన్ టెలిప్రింటర్ల సంస్థ కూడా గణనీయమైనప్రగతినేసాధించింది. 1962లో నెలకొల్పబడిన యీ

(మిగతా 4 వ పేజీలో)

స్పుత్నిక్‌ల ఉపయోగం ఏమిటి?

గత కొలది సంవత్సరాలలోనూ సోవియట్ యూనియన్, కాస్మోస్ వరుసలో దాదాపు 100 స్పుత్నిక్‌లను, ఇతర రోదసీ నౌకలను ఎగురవేసింది. రోదసీ పరిశోధనలో యీ స్పుత్నిక్‌ల విజ్ఞానశాస్త్రానికి చాలా సహాయం చేశాయి. అదే సమయంలో కేవలం భూగోళానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో అమూల్యమైన సహాయం చేశాయి. ఒక్కొక్కప్పుడీ స్పుత్నిక్‌లను "కాలచంద్రుడు" అని పిలుస్తూ వుంటారు. ఈ స్పుత్నిక్‌లను ఎగురవేయడం మూలంగా భూగోళపు ఆకారాన్ని గురించి. దాని గురుత్వాకర్షణ శక్తిని గురించి. గత 200 సంవత్సరాలకంటే ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోగలిగామని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఉదాహరణకు శాస్త్రజ్ఞులు భూమి యొక్క పరిమాణాన్ని 10 మీటర్ల హెచ్చుతగ్గులలో సరిగా నిర్ణయించ గలిగారు. దీని మూలంగా క్షిపణులు, విమానచోదకులు ఇదివరకటి కంటె ఎక్కువ ఖచ్చితమైన పటాలను ఉపయోగించు కోగలుగుతారు.

శాస్త్రజ్ఞులు, వేలకొలది సంవత్సరాలుగా, భూగోళపు శైత్యతుదుగు క్రింద ఏముందో పూర్తిగా తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కాని యీ పైకాదుగు చాలా దళసరిగావుంది. అయినప్పటికీ యీ పొరలో అనేక ఖనిజాలు. ఉష్ణ విద్యుచ్ఛక్తినిచ్చే మూలపదార్థాలు చాలా వున్నాయి వాటిని ఉపయోగించుకోవడంవల్ల మనకి అద్భుతమైన లాభాలు కలుగుతాయి. సోవియట్ యూనియన్ ఎగురవేసిన మానవనిర్మిత స్పుత్నిక్‌ల సహాయంతో శాస్త్రజ్ఞులు యీ పొరయొక్క నిర్మాణాన్ని గురించి తెలుసుకోగల్గారు. భూగోళపు గురుత్వాకర్షణశక్తి. యీ పొరకున్న వైశాత్య ధర్మాలు, స్పుత్నిక్‌ల కక్ష్యలపై తమ ప్రభావాన్ని చూపుతూ వుంటాయి. ఎగురుతూన్న స్పుత్నిక్ ఎంత బరువైనదైతే దానిని భూమిపై బెరడు యొక్క నిర్మాణాన్ని గురించి తెలుసుకోడానికి శాస్త్రజ్ఞులు అంతాన్ని ఉపయోగించుకున్నారు.

స్పుత్నిక్‌లు మరి యొక పనిని కూడా చేస్తాయి. టెలివిజన్ ప్రసారాలకు అవి రిలే కేంద్రాలుగా ఉపయోగపడతాయి. సోవియట్ యూనియన్ ఎగురవేసిన మోల్నియా-1 అనే ఉపగ్రహం, ఎంతో ఎత్తున ఎగురుతూ మాస్కోనగరానికి 10వేల కిలోమీటర్ల దూరాన వున్న వ్లాడి వోస్టోక్ నుండి ప్రసారమయ్యే టెలివిజన్ చిత్రాలను మాస్కో పౌరులకు కనబడేటట్లుచేసింది. అదే సమయంలో ఆ స్పుత్నిక్‌నుండి టెలిఫోన్ సంభాషణలను కూడా జరుపడానికి వీలయింది.

వాతావరణ సూచనలను ఇవ్వడంలో కూడా యీ స్పుత్నిక్‌లు శాస్త్రజ్ఞులకు సహాయపడుతున్నాయి. ఈ నాడు ప్రపంచంలో దాదాపు 10 వేల వాతావరణ పరిశోధక కేంద్రాలు పనిచేస్తున్నాయి. అయినప్పటికీ కూడా వాతావరణాన్ని గురించి సంపూర్ణ చిత్రాన్ని అవి ఇవ్వలేక పోతున్నాయి. దాదాపు 88 వేల కిలోమీటర్ల ఎత్తునకు ఎగురవేయబడిన స్పుత్నిక్ ప్రపంచంలో అన్ని భాగాలలోని వాతావరణాన్ని గురించి సమగ్రమైన సమాచారాన్ని అందజేస్తుంది. వాటి సహాయంతో ఒక వారం తరువాత లేదా ఒక నెలరోజులు తరువాత, వాతావరణంఎలావుంటుందో రాబోయే రుతువులో వాతావరణం ఎలా వుంటుందో ముందుగానే జోస్యం చెప్పవచ్చు. భూభాగాలలోనే గాక, సముద్రాలలోనూ, దుర్గమ ట్రాపికల్ అడవులలోనూ కూడా వాతావరణం ఎలా వుంటుందో జోస్యం చెప్పవచ్చు. అలాంటి అడవులలో మామూలు వాతావరణ పరిశోధక కేంద్రాలను నెలకొల్పడం సాధ్యపడదు. భూగోళానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించిడంలో ప్రథమ దళలో మాత్రమే ఇంతవరకు స్పుత్నిక్‌లను లేదా "బాల చంద్రుల"ను ఉపయోగించడం జరుగుతోంది. భవిష్యత్తులో యీ "బాల చంద్రుల"సహాయంతో ప్రపంచానికంతకూ టెలివిజన్‌చిత్రాలను ప్రసారం చేయడం రేడియో కమ్యూనికేషన్లు నెలకొల్పడం చంద్రుడు సూర్యుడు మొదలైన ఇతర గ్రహాలను పరిశీలించడానికి శక్తివంతమైన దూరదర్శినులను ఆ స్పుత్నిక్‌లలోనే నెలకొల్పడం లాంటి పనులెన్నో యగలుతాయి.



ప్రజలు ఇష్టపడుటకు కారణాలు

ఏ విధంగా చూసినా షాలిమార్ బిస్కట్లు అద్వితీయమైనవి.

ఉత్తర, దక్షిణము, తూర్పు, పడమర ఈ నాలుగు దిక్కులు ఆయస్కాంతపు సూదివలన తెలుస్తాయి. ఈ నలువైపులా షాలిమార్ బిస్కట్లు వున్నాయి. అవి ఎంత ఉత్తమమైనవో మీరే తెలుసుకోండి మీరు టీ త్రాగినప్పుడల్లా వాటిని తిని, రుచి చూస్తే వాటి ఉత్కృష్టత మీకు విశదమవుతుంది. నిస్సందేహంగా షాలిమార్ బిస్కట్లు శ్రేష్ఠమైనవి

షాలిమార్ బిస్కట్లు

Tobacco 58 N A Tax

షాలిమార్ బిస్కట్స్ ప్రయివేట్ లిమిటెడ్, సన్‌మిల్ కాంపౌండ్, సన్‌మిల్ రోడ్, బొంబాయి-13.

యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలు

యువకులను ఎలా తర్పిదు చేస్తాము అనేదానిమీద దేశమనసమాజపురోభివృద్ధి ఆధారపడి వుంటుందని అందరూ గుర్తిస్తారు. అయినప్పటికీ, ఆ పనిని సక్రమంగా నెరవేర్చాలంటే మనం యువకులను గురించి బాగా అర్థం చేసుకోవాలి అది తేలిక అయిన పనేమీ కాదు.

కొంత మంది తల్లిదండ్రులు యువకులను స్వేచ్ఛగా వదిలేస్తారు. వారికి ఏది ఇష్టమైతే అదిచేయనిస్తారు. కాలక్రమేణా వారే వారిలోకి వస్తారని అంటారు. ఇది నిజంగా యువజనుల అభిలాషలనుగురించి తీవ్రంగా ఆలోచించడానికి నిరాకరించడమే అవుతోంది.

మరొక వైపున కొందరు తల్లిదండ్రులు యువకులు చేసిన ప్రతిపనికీ తప్పు తెన్నుతూ వుంటారు. యువజనులకు నిజమైన ఆశయాలేవీ వుండవని, వాళ్ళ అభిరుచులన్నీ చెడుగానూ వికారంగానూ వుంటాయని ఆపాదిస్తారు. తమ చిన్నతనంలో తాము పూర్తిగా వేరువిధంగా ప్రవర్తించేవారమని అంటారు. ఈమాదిరి సణుగుడు కూడా పొరపాటూ, అప్రస్తుతమూ. యువజన శక్తిలో విశ్వాసం లేని వారికి భవిష్యత్తువైనే విశ్వాసం లేదని చెప్పాలి.

సాంఘిక సమస్యలు

యువజనులకు కొన్ని సాంఘిక సమస్యలున్నాయి. ఈ విషయంపై తీవ్రమైన పరిశోధన అవసరం. వాటినన్నిటినీ వివరించడం ఇక్కడ సాధ్యంకాదు. అందుచేత ముఖ్యమైన కొన్నిటి నిగురించే చర్చిస్తాను.

యౌవనమనేది ఒక పరిణామదశ. చీకూచింతాలేని బాల్యదశనుండి పరిపక్వమైన వయస్సులోకి, కార్యశీలతను గుర్తించే చైతన్యంగల వయస్సులోకి, పరిణామంచెందే దశ. దాని పరిహద్దులు సుళువుగా మార్చదగినంత మృదువుగా వుంటాయి, అనేకవిధ సాంఘిక విషయాలమీద, వ్యక్తిగత లక్షణాలమీద ఆధారపడి వుంటాయి. అందులో మొదటి సరిహద్దు యుక్త వయస్సు రావడం. "యుక్త వయస్సు" అని మనం అంటున్నప్పటికీ సాంఘికంగా అది వచ్చినట్టు ఇమకాదు. అప్పటికి వారికింకా పనిలో నేర్పు. పెద్దవారి లాగ స్వతంత్ర జీవితాన్ని ప్రారంభించడానికి కావలసిన విజ్ఞానము, ప్రమాణాలూ, కార్యశీలతలూ అలవడవు వాస్తవానికి యౌవనదశ అనేది. శారీరక యుక్తవయస్సు నుండి సాంఘిక యుక్త వయస్సునకు పరిణామం చెందే దశ. ఈ దశలో వ్రధానంగా జీవితంలో ప్రవేశించడం, సమాజంలో మనుష్యుల ప్రవర్తనను గురించీ, సాంఘిక కార్యకలాపాలను గురించీ అవగాహన చేసుకోడం జరగుతుంది.

శారీరక యుక్తవయస్సుకీ సాంఘిక వ్యాసకర్త లెనిన్ గ్రాడ్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర అధ్యాయులుగా పనిచేస్తున్నారు. విజ్ఞాన శాస్త్రంలో డాక్టరేటు డిగ్రీ పొందిన ఈయన, యువజనుల సాంఘిక సమస్యలను గురించి ప్రత్యేక పరిశోధన జరుపుతున్నారు.

యుక్త వయస్సుకీ మధ్య ఒక భేదం వుంది. వైద్య శాస్త్రజ్ఞులు నిర్ధారించిన స్థితివివరణ లెక్కల ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలన్నిటిలోనూ శారీరక యుక్తవయస్సు 19వ శతాబ్దంలో కంటె రెండు మూడు సంవత్సరాలు ముందుగానే వస్తోంది. కాని, సాంఘిక యుక్త వయస్సు ఇదివరకటికంటె ఆలస్యంగా వస్తోంది. ఎందుచేతనంటే సరియైన విజ్ఞానం పొందడానికి ఎక్కువ కాలం అవసరమవుతోంది.

ఈ భారీలోనే యువతరంలో సెక్సు సమస్య ఉద్భవిస్తోంది. కేవలం నిషేధాలను పెట్టడం మూలంగా యీ సమస్యను పరిష్కరించజాలదు. అది అసాధ్యం మనం నిజంగా ఆసమస్యను పరిష్కరించాలంటే. నిషేధాలనుగురించి ఆలోచించకుండా, వారిలోని శక్తిసామర్థ్యాలను మరొకందుకు ఉపయోగించే మార్గాలను గురించి ఆలోచించాలి.

మనస్తత్వరీత్యా యువకులలో స్వయం నిర్ణయశక్తిని కలిగించడమనేదే కీలక సమస్య. వ్యక్తిత్వం ఏర్పడటంలో అది సహజం. మనలో ప్రతివారి వ్యక్తిత్వమూ వారు నిర్వహించే సాంఘిక పాత్రతో సన్నిహితమైన సంబంధం కలిగి వుంటుంది, ఈపాత్ర ఒకముఖమైనది. అనంతమైనది. సరళమైనదీ ఉత్పత్తి చేయడం కుటుంబ వ్యవహారాలను చూడటం, ఇతరులతో వ్యక్తిగత సంబంధాలను పెట్టుకోడం, పరువుప్రతిష్ఠలను సంపాదించడం మొదలైన పనులెన్నో నిర్వర్తించవలసి వుంటుంది.

సమాజంలో స్థానం

ప్రతి యువకుడుకూడా తానేమిటో తెలుసుకోవాలని కోరుతాడు. అంటే దానిఅర్థం ఏమిటి? వున్నట్టుగానే వుంటే ఎవరూ అభివృద్ధి చెందలేరు. తానెటువంటివాడు? తనకున్న శక్తి సామర్థ్యాలు, అవకాశాలు ఏమిటి? అంతకుముందు సాధించని వాటిని తానెలా సాధించాలి? అనే వాటిని తెలుసుకోవడమే అందులోవున్న భావం. అలా చేయడమంటే సాంఘిక జీవితంలో తన స్థానం ఏమిటో, తన వ్యక్తిగత లక్షణాలకు, కోరికలకు తగిన వృత్తి ఏదో తెలుసుకోవడం అన్నమాట.

జీవితంలోని ప్రతి విషయంలోనూ యువకుడు ఏదో ఒకదానిని ఎన్నిక చేసుకోవాలి. తాను ఏ ఉద్యోగం చేయాలో ఎన్నుకోవాలి. ఏ ఆశయాన్ని చేపట్టాలో ఏ విధంగా జీవించాలో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఆ నిర్ణయాలు, అతడెలా పెంచబడ్డాడు, పరిసరాలప్రభావం అతనిమీద ఎంతవుంది అనే విషయాలమీద ఎక్కువ ఆధారపడి వుంటాయి. అయినప్పటికీకూడా అది క్లిష్టమైన సమస్యే. అందులో అనేక సందేహాలు, తటపటాయింపులు రావచ్చు. అది జీవిత ఆశయానికి సంబంధించిన సమస్య గనక అవి రావడం సహజమే. తన జీవితాశయం ఏమిటో, సమాజానికి ముందు ముందున్న అవకాశాలేమిటో తెలియజెప్పే సూత్రంకోసం యువకుడు ఆతృతతో వెతకుతాడు. కాని అతనికా సూత్రం ఎక్కడ లభిస్తుంది?

సామాజిక ప్రయోజనాల దృష్ట్యా మానవ జీవితాన్ని గురించీ, కార్యకలాపాలను గురించీ మదింపు చేయడానికి కావలసిన సూత్రాలను మార్క్సిస్టు-లెనిన్ సిద్ధాంత తత్వశాస్త్రమూ, నీతిశాస్త్రమూ నిర్దేశిస్తాయి. సమాజాభివృద్ధికోసం ఒక వ్యక్తి ఎంత ఎక్కువ పనిచేస్తున్నాడు అనే విషయంపై అతని సాంఘిక విలువ ఆధారపడివుంటుంది. మానవుడు ఒక సాంఘిక జీవి గనుక, అతని వ్యక్తిగత సౌఖ్యం కూడా. అతడు సమాజానికి చేసే సహాయం మీద ఆధారపడివుంటుంది. నిజానికి ఒకమనిషి ఇవ్వగలుగుతుంది ఎంత సహాయపడతాడో అతని తంతరువుతుంది గొప్పదవుతుంది.

అయినప్పటికీ యీసామాన్యసూత్రం నుంచి, వ్యక్తిగత ప్రవర్తన యొక్క ప్రమాణాలు ఇలా వుండాలని ఎవరూ ఒకనిర్ణయానికిరాలేరు. జీవిత ఆశయం ఏమిటని ఆలోచించేటప్పుడు ఆ వ్యక్తి సామాన్య సూత్రాన్ని గురించేగాక, వాస్తవంగా తన జీవితం ఎలా వుంటుంది అనే విషయం కూడా ఆలోచిస్తాడు సమష్టి కృషిలో తన స్థానం ఏమిటో, ఏ రంగంలో అయితే తన శక్తి సామర్థ్యాలు ఎక్కువ రాణిస్తాయో, బాగా అభివృద్ధి అవుతాయో అతడు తెలుసుకొన గోరుతాడు. ఈ ప్రశ్నకు ఒకే సమాధానం వుండదు. వుండజాలదు. అనుభవంద్వారా, ఆచరణద్వారా ఎవరికి వారు ఆ సమాధానమేమిటో తెలుసుకోవలసి వుంటుంది.

వ్యక్తిత్వాలు

సాంఘికంగా ఉపయోగకరమైన కార్యకలాపాలలో అనేక రంగాలున్నాయి. ఏ వ్యక్తి పటుపంటి వాడో ముందుగానే తెలియకుండా, ఏరంగంలో అతడు ఎక్కువ పని చేయగలడో చెప్పజాలము నిజానికి మనిషి జీవితం బహుముఖమైనది. ఒకే పనికి దానిని పరిమితం చేయజాలము. సాంఘికంగా లాభకరమైనపనికి అదిశాలా నప్పుడు అది ఆ వ్యక్తిని సంతృప్తి పరచాలి. పూర్తిగాకాకపోయినా కొంత వరకైనా అది అతని ఆశయానికి తగినట్లుగావుండాలి. ఈలోగా వారి వ్యక్తిత్వాన్ని వారే ప్రతిఫలింపజేయడమనేది జీవితాశయం అవుతుంది. ఒక పనిలో పూర్తిగా నిమగ్నమైనవ్యక్తి దానికి నిజంగా ఒక లక్ష్యంవుందా అని ఆలోచించడు. ఒక విరామంవచ్చినప్పుడు కార్యకలాపాలలోగాని, ఇతరులతో గలసంబంధాలలోగాని శూన్యత లేక నిస్తబ్ధత ఏర్పడినప్పుడు ఈ పర్యాలోచనలు ఆరంభమవుతాయి. పని విలువలను మానవ విలువలను గురించి విమర్శనాత్మక పునరాలోచన వస్తుంది. వాటిని తిరిగి అంచనావేయడం మొదలు పెడతాయి. అదే జీవితాశయం ఏమిటనే ప్రశ్న. ఇది కార్యాచరణకు సంబంధించిన సమస్య అవడంవల్ల ఆచరణయే దానికి సంతృప్తికరమైన సమాధానాన్ని ఇవ్వగలదు.

కమ్యూనిస్టు విజ్ఞానబోధ యొక్క ఆశయమంతా, యువకులు సాంఘికంగా లాభదాయకమైన కార్యకలాపాలలో పాల్గొనేటట్లుచేయడమే. ఈవిజ్ఞాన బోధనా విధానంనిరంతరం మెరుగుపర్చబడుతూ వుంటుంది.

తన చుట్టూవున్న ప్రపంచంపట్ల యువకుని దృక్పథం చాలావరకు వ్యక్తిగతమైనదిగానే వుంటుంది. పెద్దవారికి తమ పరిసరాలతో వున్నన్ని గాఢమైన సంబంధాలు అతనికుండవు. ఈ పరిసరాలతో చైతన్యయుతమైన సంబంధాలను నెలకొల్పుకోవడం అతడప్పుడే ప్రారంభిస్తాడు. అందుచేతనే అతడు తరచుగా, పరిసరాలపై తాను ఆధారపడివున్నానని విషయాన్ని గుర్తించలేకపోతాడు. అని తన "స్వతంత్రాని"కి అవరోధాలని అనుకుంటాడు. అతడు తరచుగా అహంభావియై వుంటాడు. తన శక్తి సామర్థ్యాలను గురించి పనిచేయడం ద్వారా గాకుండా ఆత్మ పరిశీలనద్వారా తెలుసుకొనడానికి ప్రయత్నిస్తాడు. విమర్శనాత్మకమైన ఆత్మ పరిశీలన అనేది చిన్న మోతాదులలో ఉపయోగకరమే. కాని దానికున్న పరిమితి తక్కువ.

ఆత్మ చింతన సాధారణంగా ఎక్కువ వ్యక్తిగతమై వుంటుంది. ఎవరైనా, తాము సాధించిన ఫలితాలనుబట్టి మాత్రమే తనను గురించి అంచనా వేసుకోగల్గుతారు. కొన్ని చిక్కులను అధిగమించగల్గితే తాము విరికివారము కామని అనుకోగల్గుతారు. ప్రత్యక్ష కార్యాచరణే ఒక వ్యక్తిని పరీక్షిస్తుంది. అతనిలో వ్యక్తిగత లక్షణాలకు రూపురేఖలు దిద్దుతుంది. దైనిక కార్యకలాపాలనుంచి వేరై తాను ఏమి చేయగలడో నిర్ణయించడానికి చేసే ప్రయత్నం భ్రమలను మాత్రమే కలిగిస్తుంది. యువకులకు జీవితంలో అనుభవం తక్కువగావుంటుంది గనుక. వారికి వాస్తవంగా తమను గురించి పూర్తిగా తెలియదు. అలాంటి ఆత్మ పరిశీలనలో వారు ఎంత ఎక్కువగా నిమగ్నులైతే, తమను గురించి వారు వేసుకునే అంచనాలో అంత అనిశ్చయంగానూ వుంటారు ఆ వయస్సులో వారికి గడుసరి తనం, కొంతవరకు దురుమతనం, అంతరంగికమైన దోషపు తలపులతోనూ నిమ్నతా భావంతోనూ నిమ్నతా భావంతోనూ కలిసివుంటాయి. సమ్మకమైన నిర్మలమైన నైతిక స్వభావంతో పాటు, సందేహ తత్వము, విరక్తిధోరణి కూడా కలిసివుంటాయి.

దూరవార్తా ప్రసార సౌకర్యాలు

(8వ పేజీ తరువాయి)

ఫ్యాక్టరీ యిప్పుడు సాలీనా దాదాపు 2500 టెలిప్రింటర్లను ఉత్పత్తిచేస్తోంది. టెలిప్రింటర్ ఉత్పత్తి సామాన్యమైన పనికాదు. ప్రపంచంలో టెలిప్రింటర్లను ఉత్పత్తిచేస్తున్న బహుకొద్ది దేశాలలో భారతదేశం ఒకటి.

రూపనారాయణపూర్‌లోని హిందుస్తాన్ కేబుళ్ల ఫ్యాక్టరికూడ విశేషాభివృద్ధిని సాధించింది కేబుళ్ళు సాలీనా ఉత్పత్తి 1928 కిలోమీటర్ల నుంచి 3200కిలో మీటర్లకు పెరిగింది. దీనిని 8000కిలోమీటర్లకు పెంపొందించేఆలోచన పరిశీలనలో వుంది. వచ్చే ఐదేళ్ళలో ఈ ఫ్యాక్టరి రూ 41.75 కోట్ల రూపాయల విలువగల సరుకును తయారు చేయగలదని ప్రస్తుత అంచనా. సాలుకు 8,000 కిలో మీటర్ల కేబుళ్లను తయారు చేయగల మరొక యూనిటును నెలకొల్పాలన్న ప్రతిపాదనకూడ ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ ఫ్యాక్టరిలోని ఇంజినీర్లు సాంకేతికనిబ్బంది అందరూభారతీయులే

అప్పాసుంచి దేశంలోని యితర ప్రాంతాలకు కొలిపారిగా ఏర్పాటు చేసిన మైక్రోవేవు లింకును ఈ శాఖ ఇంజినీర్లే నిర్మించారు. 1965 డిసెంబరు మొదటి వారంలో కలకత్తా, ఆసన్‌సోల్ మధ్య యిది పనిచేయడం ప్రారంభించింది.

ఇతర దేశాలతో కమ్యూనికేషన్సు సౌకర్యాల విస్తరణ కృషి ప్రశంసనీయంగా ముందుకు సాగుతోంది. ఇపుడు యితర దేశాలతో మన దేశానికిగల సరాసరి టెలికమ్యూనికేషన్సు సర్క్యూట్లసంఖ్య 6 నుంచి 69కు పెరిగింది. భారతీయ ఇంజినీర్లే యీ అభివృద్ధి సాధనకు కారకులు, ప్రపంచ వార్తా ప్రసారాలకు వుపయోగించే ఉపగ్రహాల అంతర్జాతీయ వ్యవస్థలో భారతదేశం సభ్యత్వాన్ని పొంది, 1967 నాటికి ఒక భూకేంద్రాన్ని నెలకొల్పడానికి నిర్ణయించింది. తపాలును ఒక చోటనుంచి మరొక చోటుకు అతిత్వరగా చేరవేయడానికి ఆధునిక శాస్త్రీయ పద్ధతులు అనుసరించి బడుతున్నాయి. ఒక నాడు ఉత్తరాలను దూతలు తీసుకు వెళ్లేవారు ఈ నాడు తపాలు కార్లలోనూ, రైళ్ళలోనూ, నౌకలలోనూ, విమానాలలోనూ పంపుతున్నారు. పెద్ద పెద్ద పోస్టాఫీసులలో తపాలా సంచులు కన్వేయర్ బెల్టుల ద్వారా రవాణా అవుతున్నాయి తపాలా సంచులను కడిగిశుభ్రం చేయడానికి న్యూఢిల్లీ పోస్టాఫీసులో ఒక కొత్త యంత్రం నెలకొల్పబడింది. ఆ యంత్రం భారత దేశంలోనే తయారైంది.

దేశీయ యంత్రాలను వుపయోగించి టెలిఫోను, టెలిగ్రాపు స్తంభాలను తయారు చేయనున్నారు. విదేశమారక ద్రవ్యం కొరతవల్ల రిజిస్టర్డు కవరులు కొరత ఏర్పడింది. చేతయారీ కాగితంతో ఈ కవర్లు తయారు చేయడానికి తలపెట్టారు. మన సాంకేతిక నిబ్బందీకి యిచ్చిన స్వేచ్ఛ. వారి చొరవ ఫలితంగా ఈ శాఖ త్వరలోనే స్వయం సమృద్ధిని సాధించగలదు.

అమెరికాలో పుస్తకాల క్లబ్బులు

ఒక పెద్ద పుస్తకాల షాపులో జనం కిటకిట లాడుతున్నారు. వాళ్ళ మధ్యకు వెళ్ళితే నలిపేస్తారన్న భయం కొద్దీ ధైర్యం చేసి వెళ్లలేకపోయాను.

న్యూయార్కులో మేసీ డిపార్టుమెంట్ స్టోరులో 1926లో ఒక దృశ్యం గురించి పార్లమెంట్ గ్రామీణ స్త్రీ ఒకరు వ్రాసిన వర్ణన అది. ఆమెను అమెరికన్ నవలా రచయిత్రి డరోతి కెన్‌ఫీల్డు మిస్‌కెన్ ఫీల్డ్ అక్కడి నుంచి ఫిప్తు ఎవెన్యూలోని ఒక పుస్తకాల దుకాణానికి వెళ్ళింది.

"ఇక్కడ నాకు ఎంతో ప్రశాంతత లభించింది. మారుమూల గ్రామంలోని చర్చ అవరణలో వేసివి సాయంత్రంఎంత ప్రశాంతంగా ఉంటుందో అ పుస్తకాల షాపులో కూడా అంత ప్రశాంతంగా ఉంది. కౌంటర్లలో అందమైన కొత్త పుస్తకాలు కుప్పలు, వాటి వెనుక ప్రశాంత వదనంతో అమ్మకందారు- అప్పుడు నేనొక్కదాన్నే కొనుగోలుదారుని" అని ఆమె వ్రాసింది.

మేసీ డిపార్టుమెంటుకీ, హారీషెర్మన్ అవ్వానంపై ఆమె వెళ్ళిన పుస్తకాల షాపుకీ మధ్య వ్యత్యాసాన్ని మిస్‌కెన్ ఫీల్డు బాగాగమనించింది. బుక్ ఆఫ్-ది-మంత్" (ఈ నెల ఉత్తమ గ్రంథం) అనే కార్యక్రమం ప్రారంభించటంలో తోడ్పడ వలసిందిగా షెర్మన్ పంపినఆవ్వానాన్ని పురస్కరించుకుని ఆ రచయిత్రి అస్టోరుకు వెళ్ళింది. పుస్తకాల షాపులో, కొనే వాళ్ళెవ్వరూ లేరంటే" ప్రచురణకర్త పాఠకుని మధ్య ప్రామాణిక ఆర్థిక సంబంధం సక్రమంగా లేదన్నమాట.

పోస్టుద్వారా పుస్తకాలుఅమ్మాలన్న సూచన చేశాడు. షెర్మన్. అది మంచి పద్ధతేనని రచయిత్రి కెన్‌ఫీల్డు అంగీకరించింది. ఈ క్లబ్బు తరపున మాసవారీగా పుస్తకాలు నిర్ణయించే అయిదుగురు "జడ్జీల"లో ఒక నియామకానికి ఆమె అంగీకరించింది.

ఆ విధంగా అమెరికన్ ప్రజల వరవాతసరాలను తీర్చటానికి ప్రముఖ అమెరికన్ రచయితల బృందం ఒకటి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా ఉన్న పబ్లిక్ లైబ్రరీలు సాంకేతిక గ్రంథాలు, మహాకవుల కావ్యాలు వంటివి విద్యార్థులకు తదితరులకు అందజేయటం ద్వారా పాఠకుల అవసరాలను చాలావరకు తీరుస్తున్నప్పటికీ తాజా ప్రచురణలను, ప్రజాభిప్రాయాలను బాగా చూరగొన్న పుస్తకాలను ఎప్పటికప్పుడు ఈ గ్రంథాలయాలు అందించలేకపోతున్నాయి.

ఈ అవసరం తీర్చటానికి హారీషెర్మన్ బుక్-ఆఫ్-ది మంత్ క్లబ్బు ప్రారంభించాడు. తొలిసారిగా చేసిన ఈ ప్రయత్నం విజయవంతమైంది. గత 38-సంవత్సరాలలో ఈ క్లబ్బు ద్వారా అమెరికన్ కుటుంబాలకు 18,80,00,000 పుస్తకాలు పంపిణీ అయినాయి. ఇది దేశంలోని అన్ని యూనివర్సిటీ గ్రంథాలయాలు, పబ్లిక్ లైబ్రరీ (ప్రపంచంలో అల్లా పెద్దదైన కాంగ్రెసు లైబ్రరీతో) లలో ఉన్న పుస్తకాలసంఖ్య కంటెజాస్తి ఇంకా దేశంలో ఇలాంటివి 93 దాకా క్లబ్బులు పని చేస్తున్నాయి. ఇలాంటి క్లబ్బులు అన్ని కలిసి పంపిణీ చేసిన పుస్తకాలలో ఈ ఒక్కక్లబ్బు పంచిన పుస్తకాలు 15 శాతం ఉన్నాయి.

బుక్ క్లబ్బులు ఎట్లా పేరు సంపాదించడానికి కారణక ఏమిటి? అవి ఎలా పని చేస్తాయి? పాఠకులకు అవి ఎలా ఉపయోగపడతాయి?

బుక్ క్లబ్బువల్ల రెండు ముఖ్య సదుపాయాలున్నాయి. పాఠకునకు కావలసిన పుస్తకాన్ని తక్కువ ధరకు పోస్టులో పంపుతారు. ఈ పుస్తకాల అవసరంలేని సభ్యులు ఆ సంగతి క్లబ్బుకు తెలుపుతూ ఒక రిజెక్షన్ నోటీసు పంపుతారు. ఇట్లా నోటీసు పంపనివారందరికీ క్లబ్బువారు ఈ పుస్తకాలను పోస్టు ద్వారా పంపుతారు. సాధారణంగా 40-50 శాతందాకా సభ్యులు పుస్తకాలను ఆమోదిస్తుంటారు. ఈ క్లబ్బులో సభ్యులు అనేక వేలు మొదలు అయిదు లక్షల దాకా ఉంటారు. కాబట్టి పెద్ద మొత్తాలలో పుస్తకాలను అమ్మ వేయించవచ్చు. అందువలన తక్కువ వెలకు పుస్తకాలను సభ్యులకు అందజేయవచ్చు.

బుక్ క్లబ్బు విజయవంతం కావాలంటే అది పెంచుమంది సభ్యులను సంపాదించుకోవాలి. ఇందుకు గాను "శాటర్‌డే రివ్యూ" "అట్లాంటిక్ మంత్లీ", "టైమ్" "న్యూస్ వీక్"వంటి పెద్ద పెద్ద పత్రికలలో, పేజీ, రెండు పేజీల ప్రకటనలు చెస్తారు. సెలవరిపుస్తకాలలో కనీసం నాల్గు కొన్నట్లయితే, మూడు, నాల్గు పుస్తకాలు ఉచితంగా మఱపిస్తాని ప్రకటనలు చేస్తారు.

ఇట్టి ప్రోత్సాహంతో కొత్త సభ్యులు ఒక్క సంవత్సరంలో నాల్గుకంటే పెచ్చు పుస్తకాలే కొంటూ ఉంటారు. ఈ విధంగా బుక్ క్లబ్బు నష్టాలను భర్తీ చేసుకొంటుంది. పుస్తక రంగంలో ఉన్న పోటీ దృష్ట్యా బుక్ క్లబ్బు రకరకాల పుస్తకాలను-వివిధాంశాలపై ప్రచురించి వాటిలో ఎంచుకొనే స్వేచ్ఛను సభ్యులకే వదలివేస్తుంది.

ప్రతి పాఠకుని అభిరుచికి పనికివచ్చే పుస్తకాలు ఈ బుక్ క్లబ్బులలో లభిస్తాయి. శామ్యుల్ పెలిబెర్టర్. ఫ్రాంక్ పెర్రీ వంటి వారు వ్రాసిన నిరాశావాదముతో కూడిన పుస్తకాలను సైతం ఈ సాహిత్య మండలి ఎన్నికచేస్తుంది. ఇంకా వామింగ్వే, జేమ్సగూడ్‌కటిస్ వంటి వారి నవలల్లు విన్‌స్టన్ చర్చిల్ వంటి ప్రపంచ నాయకుల జీవిత చరిత్రలు కూడా ఉంటాయి. రాజకీయ శాస్త్రం మనస్తత్వ శాస్త్రం వగైరా అంశాలకు సంబంధించిన గ్రంథాలను కూడా బుక్ క్లబ్బు పంపిణీ చేస్తుంది. కళలపై ఆసక్తిగల కుటుంబాలు సెలవిస్ ఆర్ట్సు బుక్ సొసైటీలో సభ్యులుగా చేరవచ్చు.

మత సంస్థలవారు నిర్వహించే బుక్ క్లబ్బులలో పెద్దది కాథలిక్ బుక్ క్లబ్బు ఈ క్లబ్బు ప్రచురించే పుస్తకాలలో "పేరాంతం" "జాతి సంబంధాలు" మొదలు పులిట్జర్ బహుమతి గ్రహీత పాల్ హార్డన్ బాల్య జీవిత విశేషాలు దాకా రకరకాలు ఉన్నాయి.

అధ్యాపకులకు విద్యార్థులకు పనికి వచ్చే గ్రంథాలు పంపిణీ చేసే విజయవంతమైన క్లబ్బులలో ఒకటి హిస్టరీ క్లబ్ ఈ క్లబ్బు ప్రచురించే గ్రంథాలలో అమెరికా పత్రికా ప్రాంతపు ఇతిహాసికుడు బెర్నార్డ్ డిపాటో చరిత్ర పుస్తకాలు వాల్టర్ జెయిర్లట్ వ్రాసిన ఆర్మన్ జనరల్ కాఫ్ చరిత్ర, లూయీ ఫిషర్ వ్రాసిన లెనిన్ జీవితం వంటివి ఉన్నాయి.

బుక్ క్లబ్బులు పంపిణీచేసేపుస్తకాలు ఉత్తమ శ్రేణికి చెందినవి కావటానికి ముఖ్య కారణం వాటికి జడ్జీలుగా వ్యవహరించే సాహిత్య కోవిదులే. ప్రముఖ అమెరికన్ గ్రంథకర్తలు ఈ క్లబ్బులకు జడ్జీలుగా ఉంటున్నారు.

బుక్ క్లబ్బుల కార్యక్రమాలు విజయవంతం కావటానికి మరొక కారణం పాఠకుల అభిరుచులు బాగా గ్రహించిన రచయితలు పుస్తకాలను ఎన్నిక చేయటం. అన్నిటికంటె ప్రధానమైన కారణం పాఠకులలోని పఠనాసక్తి. కోరిన పుస్తకాలు పుస్తకాల దుకాణాలలో లభించకపోవటం.

విలియమ్ జె. పేరెంట్

సభ్యులకు పంపుతారు. ఈ పుస్తకాల అవసరంలేని సభ్యులు ఆ సంగతి క్లబ్బుకు తెలుపుతూ ఒక రిజెక్షన్ నోటీసు పంపుతారు. ఇట్లా నోటీసు పంపనివారందరికీ క్లబ్బువారు ఈ పుస్తకాలను పోస్టు ద్వారా పంపుతారు. సాధారణంగా 40-50 శాతందాకా సభ్యులు పుస్తకాలను ఆమోదిస్తుంటారు. ఈ క్లబ్బులో సభ్యులు అనేక వేలు మొదలు అయిదు లక్షల దాకా ఉంటారు. కాబట్టి పెద్ద మొత్తాలలో పుస్తకాలను అమ్మ వేయించవచ్చు. అందువలన తక్కువ వెలకు

గృహావాసోపనిషత్

(8వ పేజీ తరువాయి)

యలకి తక్కువలేదు. ఐనాఫరవాలేదనుకున్నారు. తలో శుభ్రపంచకము (ఐదురూ) టన్...ఇంతేకద! కొంపను చూసిచూడ్డంతోనే వదలబుద్ధవలేదు. శాస్త్రిగారికి తనకూ - దానికీ పూర్వజన్మ సంబంధమేదైనా... ఉండితీరాలి లేకపోతే... చూడ్డంతోనే... అంత మమత ఎలావుట్టుకొస్తుంది. ఇక అవధాన్ల ఆనందానికి హద్దేలేదు. శర్మ కొంపను వర్ణించడంలో మునిగిపోయాడు. ఆ చార్యులు చింపాంజిలా గంతులేస్తున్నాడు. ఆహా! ఏమికుటీరంబు!! ఇటుప్రక్క డాక్టర్‌గారిల్లు-అటువైపు ప్లీడర్‌గారి గృహము. ఎదిరింటిలో పోలీసాయన ఉంటున్నాడ! దాని కవతలిపోస్టన్‌లో మార్వాడిసేటు ఇంకేం... ఇంచక్కటి లోకాలే...అంత కంటే చక్కటికుటీరమూ... మరెచ్చుటనైనా... ఈ పాతికకి దొరకదు. దొరకబోదు.

ఒరేయ్... ఆదారీ... మార్వానమ్మరాలకీ... పెరట్లో బావిదగ్గర ఎంతకాలం వుందనుకున్నావ్! బావిదగ్గరి నేలంతా అచ్చమైనగచ్చుమయమనుకో! ఇంకా... చూశావ్! ఇదిట చార్ మినారుకు వాడిన గచ్చేనట! నిజాంనవాబుల కాలం నాటిదన్నమాట. ఇప్పటికీ ఒక్క మిచ్చు కూడా పెగల్బలేమనుకో...! ఇంకా చూశావూ...! బావిలోనినీరు అచ్చు వడబోసిన అమృతధార... ఒరేయ్... పళ్లతాముకోడానికి వేపచెట్టుకూడా ఉంద్కిరాయ్! అబ్బ!! పుట్టాడురోయ్ కలియుగభీముడు. ఈ ఛాంపియన్స్ శాండల్సూ సింగ్సూఎందుకట్రా పూటకి బుడ్డెడు కూడుదండగా. అందువా... ఇది ఎమర్జెన్సీకైమూను. ఆహా...! గదిలో ఎన్నిచిలక్కొయ్యలనీ!! ఎన్ని బట్టలైనా ఆరేసుకోవచ్చు.

* * *

అర్ధరాత్రి- పున్నమినాటి చందురుడు చల్లని గుబగుబలు పోతున్నాడు. ఆషాఢ గౌరమిలాంటి ఓమేఘంఒత్తెల్లని పొల్లుయిన మబ్బుతునకని చప్పరించబోతోంది. నడవలో పడుకొనీ ఆకాశం కేసి నిశితంగా చూస్తోన్న శర్మకు విరహంతో తపించే కాళిదాసుని యక్షుడి, పెద్దన్నవరూథిని కనిపిస్తూ... వేడిగా ఉన్న తనను ఇంకా ఉడికిస్తున్నారు. వచ్చి ఓపక్షం తిరక్కముందే... ఆ ఇంటాయిన కూతురు ప్రణయ కాబోలు వంచప్రాణాలల్లో ఓ ప్రాణమై నిరంతరం వేధిస్తూ... ఆరవప్రాణంగా మారింది.

అనుకున్నదే తడవు... ప్రణయ తన కళ్ళముందు నిల్చిపోయింది. తనివి తీరా... ఆమెనైపే... చూస్తున్నాడు. శర్మ తడికల ఆమెచిత్రం కనుమరుగైంది. ప్రక్కనేపడుకొన్న ఆచార్యులు ఏమిటో సణుక్కొస్తున్నాడు. ఛా... పిడిగోళ్లు అనవసరాన్ని పనిగట్టుకుని... అదిదాన్లా... గురక మధ్య! మధ్య టి. బి. సేనేటులా చస్తున్నాడు.

అట్టి చిత్రపట్టింది శర్మకు.

వాస్తవాన్ని కప్పివుచ్చే చిత్రజగత్తులాంటి స్వప్నజగత్తు...శర్మకెటో తేలిపోతున్నట్లనిపించింది.

ప్రణయా! నిన్ను ఎంత బదగా ప్రణయిస్తున్నావో! అబ్బ! నీకేం తెలుసు. ఈ యార్బై యారుకేల అవరాలు లాలటం లేదు. నడివేసై... పున్నమి పోతుందన్నట్టు ఈపై యారకరణులకు అప్పుడప్పుడు బుద్ధి ముదిరిస్తోంది కాబోలు ఇకో నూటపదార్లు పైశాచికంలోనికి ఎందుకు తీసుకోలేదో?

"ప్రణయ... సుధా..." ఆచార్య పలవరింత. ఛీ... ఛీ... నీడెవ్వడ్రా! సినిమా విలన్‌లా వెంటపడ్డాడే! హుం... తొక్కచిల్లి దోలుకట్టి కాయిస్తాడుండు. ఒరేయ్... శర్మా! మేమెల్లాగైనా... తంటాలుపడి ఆ ప్రణయానికి నీకు మూడుముళ్లు వేయిస్తాంలే! కానీ... ఒక్క పరతు. అయ్యో...ఒక్కటేమిటి వందైనా సరే...ఇదిగో...నా అంతఃకరణత్రయములు సాక్షిగా నా ప్రణయం మీద ఒట్టు. మీ పరతులను చేసు ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేస్తున్నాను.

ఏమీ... లేదు. నిన్ను ఓ ఇంటాయన్ని చేస్తున్నాంగనక. పెళ్లి అయింతర్వాత... మమ్మల్ని మిగతా చతుష్కాన్ని గతంలో వలెనే ఆదరాభిమానాలతో చూసుకుంటూ.....సమయానికింత ముద్ద వేయిస్తూ...మా చదువులు గట్టెక్కే వరకూ... ఫ్రీగా... ఇంట్లో వుండనివ్వాలి. టన్! ఇదేనట్రా!! ఇటు మార్యుండటువక్క వచ్చినవనురానీ...నా ప్రతిజ్ఞను పాలించెదను.

తెల్లవారింది. పెరట్లో... వేపచెట్టు క్రింద పళ్లుతోముకుంటూ... రాత్రి వచ్చిన సుఖస్వప్న వృత్తాంతాన్ని మెమరు వేసుకొంటూ ఆనందిస్తున్నాడు శర్మ. ఇంతలో ఇంటాయనగారి ఇంటివౌఖరు నేరుగా పెరట్లోకివచ్చి...అయ్యగోరు... రమ్మన్నారండి! అహ్వానం విన్నదే తడవు...ఆ యింటి వరాండాలో అటు యిటు తచ్చాడుతున్నాడు శర్మ. లోపల ఎవరో చాలామంది మాటాడుతున్నారు మెల్లిగా తెరతొలగించుకుంటూ లోనికి వెళ్లే పరికి మా ఇంటాయనగారు, ప్రక్కింటి ప్లీడరూ, డాక్టరూ ఎదిరింటి పోలీసాయన అవతలిప్రక్క మార్వాడీకి సేటు వుల్లాసంగా